
# కంఠ పరికరంగా పిలిచేది.. గుర్రపు నాడాలా ఉండేది

గ్రూప్-డి, హైకోర్టు పరీక్షల ప్రత్యేకం
బయాలజీ

## జీర్ణ వ్యవస్థ



- మనం తీసుకునే ఆహారంలో పోషకాలు (పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు మొ.) క్లిష్టమైన స్థూల రూపంలో ఉంటాయి.
- వీటిని సరళమైన, సూక్ష్మమైన అణు రూపంలోకి మార్చడాన్ని 'జీర్ణక్రియ' అంటారు.

**కణ బాహ్య జీర్ణక్రియ**
- జీర్ణక్రియ ప్రక్రియలన్నీ జీర్ణవ్యవస్థలో గల కణాల వెలుపల జరగటాన్ని 'కణ బాహ్య జీర్ణక్రియ' అంటారు. ఉదా: బహుకణ జీవులు

**కణాంతర జీర్ణక్రియ**
- జీర్ణక్రియ కణం లోపల జరగటాన్ని కణాంతర జీర్ణక్రియ అంటారు. **ఉదా:** ఏకకణ జీవుల్లోని ఆహార రిక్తికల్లో జరుగుతుంది.
- లైసోజోమ్‌లను కణ ఆత్మహత్య కోశాలు అంటారు.

**మానవుని జీర్ణ వ్యవస్థ మూడు భాగాలు**
1. జీర్ణ/ఆహారనాళం
2. జీర్ణ గ్రంథులు
3. జీర్ణక్రియ విధానం

**జీర్ణ/ఆహార నాళం**
- దీని పొడవు 9 మీ
- ఇది నోటితో ప్రారంభమై పాయువుతో అంతమయ్యే గొట్టం వంటి నిర్మాణం.
- ఆహార నాళంలో నోరు, ఆస్యకుహరం, గ్రసని, అన్నవాహిక, జీర్ణాశయం, చిన్నపేగు, పెద్దపేగు, పురీషనాళం, పాయువు వరుసగా ఉంటాయి.

**దంతాలు**
- దంతాల అధ్యయనం 'ఒడెంటాలజీ'
- ఇవి డెంటిన్/డెంటయిన్ అనే పదార్థంతో ఏర్పడుతాయి.
- వీటి పై భాగాన్ని కప్పుతూ ఉండే మెరిసే పొరను ఎనామిల్ లేదా పింగాణి అంటారు. ఇది మానవ శరీరంలో అత్యంత దృఢమైన పదార్థం.
- మానవ జీవితకాలంలో రెండుసార్లు దంతాలు వస్తాయి. కానీ చేపల వంటి నిమ్న సకశేరుకాల్లో అనేకసార్లు దంతాలు ఏర్పడుతాయి.
- ప్రౌఢ మానవునిలో దంతాల సంఖ్య 32.
- దంత విన్యాసం = 2 1 2 3/ 2 1 2 3
- చిన్నపిల్లల్లో ఉండే దంతాల సంఖ్య 20.
- దంత విన్యాసం = 2 1 0 2/ 2 1 0 2

**మానవ దంతాలు నాలుగు రకాలు**
1. కుంతకాలు
- వీటి మొత్తం సంఖ్య 8
- వీటినే కొరికే పళ్లు (లేదా) కత్తెర పళ్లు అంటారు.
- ఏనుగులో పై దవడలోని కుంతకాలు ఏనుగు దంతాలుగా మార్పు చెందుతాయి.

2. రధనికలు
- వీటి మొత్తం సంఖ్య 4
- వీటిని చీల్చే దంతాలు లేదా కోర పళ్లు అంటారు.
- ఇవి మాంసాహార జంతువుల్లో బాగా అభివృద్ధి చెంది ఉంటాయి. ఇవి వాడియైనవి.
- శాకాహార జంతువుల్లో ఇవి లోపించడం వల్ల ఆ ప్రాంతంలో ఉండే గట్టి చిగురు భాగాన్ని డయాస్టెమ్మా అంటారు.
- పాములోని కోరలు వీటి రూపాంతరాలే. వీటిని సిరికాదంతాలు అంటారు.

3. అగ్రచర్వణకాలు
- వీటి సంఖ్య 8.
- ఈ దంతాలను 'దవడ దంతాలు' అంటారు.
- ఇవి ఆహారాన్ని విసరడానికి సహకరిస్తాయి.
- ఎక్కువ దంతాలుగల జీవులు- అపోసం (50), గుర్రం (44), పంది (44)

**దంతాలకు వచ్చే వ్యాధులు**

**ఫ్లోరోసిస్**
- తాగేనీటిలో ఫ్లోరిన్ అధికమవడం వల్ల దంతాలపై ఘూతాలు కనిపిస్తాయి. జేగురు రంగులోకి మారుతాయి.

**పయోరియా**
- దంతాల మధ్య చీము ఏర్పడుతుంది.

**జింజివైటిస్**
- దంతాల మధ్య చిగురు వాచి ఉబ్బు ఉంటుంది.

**దంతక్షయం**
- బ్యాక్టీరియా ఉత్పత్తి చేసే ఆమ్లం వల్ల దంతంపై ఎనామిల్ క్షీణిస్తుంది.

**అస్థిపంజర వ్యవస్థ**
- జీవుల శరీరంలోని ముఖ్య భాగాలన్నింటిని కప్పుతూ శరీరానికి దృఢమైన ఆకారాన్ని, రక్షణను ఇచ్చే ఎముకల గూడును అస్థిపంజరం అంటారు.
- అస్థిపంజరం మృదులాస్థితోను, అస్థితోను లేదా రెండింటితోనూ నిర్మితమై ఉంటుంది.
- ఎముకల అధ్యయనాన్ని 'ఆస్టియాలజీ' అంటారు.
- మృదులాస్థి అధ్యయనాన్ని 'కాండ్రాలజి' అంటారు.
- ఎముకలోని ప్రొటీన్- ఆస్టిన్
- ఎముకలోని కణాలు- ఆస్టియోసైట్స్
- మృదులాస్థిలోని ప్రొటీన్- కాండ్రిన్
- మృదులాస్థిలోని కణాలు- కాండ్రియోసైట్స్
- ఎముకలు కాల్షియం, ఫాస్ఫరస్‌తో నిర్మితమవడం వల్ల గట్టిగా ఉంటాయి.
- మృదులాస్థి మెత్తగా ఉండి సాగే గుణం కలిగి ఉంటుంది. ఇది ఎముకలు కలిసే చోట ఉంటుంది. నాశికాగ్రం, చెవి డిప్ప, వాయు నాళం, పక్కటెముకల చివర ఉంటుంది.
- ఎముకల మధ్య భాగంలో అస్థిమజ్జ ఉంటుంది. దీనిలో RBC ఉత్పత్తి అవుతుంది.
- పక్షుల ఎముకల్లో అస్థిమజ్జ ఉండదు. అవి గాలితో నిండి ఉంటాయి. వీటిని 'వాతులాస్థులు' అంటారు.
- వాతులాస్థులు పక్షులు గాలిలో ఎగరడానికి సహకరిస్తాయి.
- సొరచేప అస్థిపంజరం మృదులాస్థితో నిర్మితమై ఉంటుంది.
- మానవునిలో ఎముకల సంఖ్య- 206
- చిన్న పిల్లల్లో ఎముకల సంఖ్య- 300
- మానవునిలో అతి చిన్న ఎముక స్టెపిస్ లేదా కర్ణాంతరాస్థి. ఇది 0.28 సెం.మీ పొడవు ఉంటుంది.
- శరీరంలో దృఢమైన అతిపెద్ద ఎముక ఫీమర్ లేదా తొడ ఎముక.
- లిగమెంట్ లేదా సంధి బంధనం ఎముకలను సంధి తలాల్లో ఉంచుతుంది.
- లిగమెంట్ 'కొల్లాజెన్' అనే ప్రొటీన్‌తో అనేక తంతువులను కలిగి ఉంటుంది.
- స్నాయుబంధనం అనేది కండరాలను ఎముకలతో కలిపే సంధి తలంలో ఉంటాయి. ఇది కూడా కొల్లాజన్ ప్రొటీన్ కలిగి ఉంటుంది.

**పుర్రె**
- తలలోని ఎముకలన్నింటిని కలిపి 'పుర్రె' అంటారు.
- దీనిలో కదిలే ఎముకలు, కదలని ఎముకలు రెండూ ఉంటాయి.
- పుర్రెలో కదిలే ఎముక భాగం- కింది దవడ
- కపాలంలోని ఎముకలు ఒకదానికొకటి పూర్తిగా అతుక్కొని కదలలేవు.
- పుర్రెలో కదలలేని ఎముకల సంఖ్య- 21

**ముఖం**
- దీనిలో 14 ఎముకలు ఉంటాయి.

**చెవి**
- దీనిలోని ఎముకల సంఖ్య 6 (3:3). అవి.. మాలియస్, ఇంకస్, స్టెపిస్
- మానవ శరీరంలోని అతిచిన్న ఎముక- మధ్య చెవిలోని స్టెపిస్ లేదా కర్ణాంతరాస్థి అంటారు.

**హయాయిడ్ ఎముక**
- ఇది నాలుక కింది భాగాన ఉంటుంది. దీన్నే కంఠ పరికరం అంటారు. ఇది గుర్రపు నాడా ఆకారంలో ఉంటుంది.

**వెన్నుముక**
- దీనిలోని ఎముకల సంఖ్య- 26
- పిండల్లోనూ, చిన్న పిల్లల్లోనూ వీటి సంఖ్య- 33
- పక్కటెముకల సంఖ్య- 24 (12 జతలు)

**రొమ్ము ఎముక**
- ఇది ఒకటి ఉంటుంది. చదునుగా ఉంటూ చర్మం కింది భాగాన ఉంటుంది.
- స్త్రీలలో కంటే పురుషుల్లో పొడవుగా ఉంటుంది.
- భుజవలయం/ఉరోమేఖల: దీనిలో నాలుగు ఎముకలు ఉంటాయి (రెండు జతలు).
- కాలర్ బోన్: ఇవి 'S' ఆకారంలో ఉంటాయి.
- స్కాపుల్: ఇది త్రికోణాకారంలో ఉంటుంది.
- కటి వలయం/శ్రేణి మేఖలు: ఇవి ఒక జత ఎముకలు ఉంటాయి. కాళ్లు, చేతులతో మొత్తం 120 ఎముకలు ఉంటాయి.

**కీళ్లు**
- ఎముకలు ఒకదానితో మరొకటి అతుకబడే ప్రాంతాన్ని 'కీలు' అంటారు.
- వీటి అధ్యయనాన్ని 'ఆర్థోలాజీ' అంటారు.
- ఎముకలు, కీళ్ల చికిత్సకు సంబంధించిన వైద్యం- ఆర్థోపెడిక్స్
- కీళ్లు రెండు రకాలు. అవి..
  1. కదిలే కీళ్లు, 2. కదలని కీళ్లు

**కదిలే కీళ్లు**
- బంతిగిన్నె కీలు- **ఉదా:** భుజము, తొడ
- మడతబందు కీలు- **ఉదా:** మోచేయి, మోకాలు
- జారేడు కీళ్లు- **ఉదా:** వెన్నుముక, మణికట్టు
- బొంగరపు కీలు- ఉదా: మెడ
- జీను కీలు – ఉదా: చేతి వేళ్లు, కాలి వేళ్లు
- కదలని కీళ్లు- ఉదా: కపాలంలోని ఎముకలు

**కండరాలు**
- కండరాల అధ్యయనం- మయాలజీ/సార్కాలజీ
- కండరాలు- ఎముకలు ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయి.
- కండరాల సంకోచ, సడలికల ఆధారంగా ఎముకలు కదల్చబడుతాయి.
- కండరాలు కొన్ని ముడుచుకోవడానికి, కొన్ని చాచుకోవడానికి ఉపకరిస్తాయి.
- మానవునిలో గల మొత్తం కండరాల సంఖ్య- 639
- గ్లూటామాక్సినస్ కండరం పెద్దది. (పిరుదు కండరం)
- స్టెపీడియాస్ కండరం చిన్నది. (స్టెపిస్‌కు అతికి ఉన్న కండరం)
- తొడ వద్ద ఉన్న 'సార్టోరియస్' పొడవైన కండరం.
- శ్రమించినప్పుడు లేదా కండరాలు అలసినప్పుడు ఉత్పత్తి అయ్యే ఆమ్లం- లాక్టిక్ ఆమ్లం.

**కండరాలు మూడు రకాలు**
- నియంత్రిత/రేఖిత/అస్థి కండరాలు. ఉదా: కాళ్లు, చేతుల్లోని కండరాలు
- అనియంత్రిత/నునుపు కండరాలు. **ఉదా:** పేగు, జీర్ణాశయం, రక్తనాళాలు, మూత్రాశయం, గర్భాశయం
- హృదయ కండరాలు. **ఉదా:** హృదయం

**నియంత్రిత కండరాలు**
- వీటి కదలికలు మన ఆధీనంలో ఉంటాయి.
- ఇవి ఎముకలకు అతుక్కొని ఉండే కండరాలు

**అనియంత్రిత కండరాలు**
- ఇవి మన ఆధీనంలో ఉండవు.

**హృదయ కండరాలు**
- ఇవి నిర్మాణంలో రేఖిత కండరాలుగాను, క్రియల్లో అరేఖిత కండరాలను పోలి ఉంటాయి.

**ఎముకలు, కీళ్లకు సంబంధించిన వ్యాధులు**
- **ఆర్థరైటిస్:** సాధారణంగా కీళ్లకు వచ్చే అన్ని రకాల వ్యాధులను కలిపి 'ఆర్థరైటిస్' అంటారు. వీటిలో రకాలు ఉన్నాయి.
- కీళ్ల నొప్పులను నివారించడానికి తేనెటీగల విషాన్ని ఔషధంగా వాడుతారు.

**ఆస్టియో ఆర్థరైటిస్**
- కీళ్ల మధ్య మృదులాస్థి క్షీణించడం, సైనోవియల్ ద్రవం స్రవించడం ఆగిపోతుంది. నొప్పి ఎక్కువగా ఉంటుంది.

**రుమటాయిడ్ ఆర్థరైటిస్**
- ఇది ఆటోఇమ్యున్ డిసీజ్.
- మృదులాస్థిపై గట్టి కణజాలం పేర్కొనిపోతుంది. భరించలేని కీళ్లనొప్పి ఉంటుంది.
- సరైన చికిత్స తీసుకోకపోతే కాలి, చేతి వేళ్లు వంకరలు తిరుగుతాయి.
- ఈ వ్యాధి స్థాయిని నిర్ధారించడానికి రక్తంలో ఆర్‌ఎఫ్ ఫ్యాక్టర్స్‌ను బట్టి గుర్తిస్తారు.
- **గౌట్:** కీళ్ల ప్రాంతంలో యూరిక్ ఆమ్ల స్పటికాలు పేర్కొనిపోయి కీళ్ల నొప్పులకు దారి తీస్తుంది.
- ఈ వ్యాధి ఆహారంలో మాంసకృత్తులను ఎక్కువగా తీసుకోవడం వల్ల వస్తుంది.
- **ఆస్టియో పోరోసిస్:** థైరోకాల్సిటోసిన్, పారాథార్మోన్, లైంగిక హార్మోన్ల అసమతుల్యత వల్ల, కాల్షియం, విటమిన్-డి లోపం వల్ల ఈ వ్యాధి వస్తుంది.
- ఈ వ్యాధిలో ఎముకలు బలహీనపడి, రంధ్రాలు ఏర్పడుతాయి.
- **రికెట్స్:** ఈ వ్యాధి చిన్నపిల్లల్లో విటమిన్-డి వల్ల, కాల్షియం లోపం వల్ల వస్తుంది.

**విటమిన్లు**
- విటమిన్లను హాప్‌కిన్స్ కనుగొన్నారు.
- విటమిన్ అనే పదాన్ని ఫంక్ అనే శాస్త్రవేత్త ప్రతిపాదించారు.
- విటమిన్ల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని విటమినాలజీ అంటారు.
- సర్ హెచ్‌జీ హాప్‌కిన్స్ 1912లో మొదటిసారి పాలలో విటమిన్లను గుర్తించారు.
- ఇవి ఎంజైమ్‌లకు 'కో-ఎంజైమ్‌లు'గా పని చేస్తాయి.
- విటమిన్లు శరీరంలో సంశ్లేషణ చెందవు. ఇవి శరీరానికి తక్కువ మోతాదులో అవసరమయ్యే ఆవశ్యక పోషకాలు.
- ఇవి కర్బన రసాయనిక పదార్థాలైన సూక్ష్మ మూలకాలు.
- విటమిన్లు శరీరంలో రెండు మార్గాల్లో లభిస్తాయి. 1. ఆహారం, 2. పేగులో ఉండే బ్యాక్టీరియాలు విటమిన్లను సంశ్లేషణ చేసి శరీరానికి అందిస్తాయి.

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

---

### విద్య, ఉద్యోగ సమాచారం

**మేనేజర్లు...**

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ సెంట్ బ్యాంక్ ఆఫ్ హోం ఫైనాన్స్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 212
- పోస్టులు: ఏజీఎం, సీనియర్ మేనేజర్, జూనియర్ మేనేజర్, ఆఫీసర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 25
- వెబ్‌సైట్: https://www.cbhfl.com

**ఫ్యాకల్టీలు..**

**ఆర్‌బీఐ పరిధిలోని ఇందిరా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 17
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 5
- వెబ్‌సైట్: www.igidr.ac.in

**ఇర్కాన్‌లో..**

**ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 4
- పోస్టులు: మేనేజర్
- అర్హతలు: సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్, అనుభవం ఉండాలి
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 25
- వెబ్‌సైట్: http://www.ircon.org

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# 97వ ఆస్కార్ అవార్డుల్లో ఉత్తమ నటిగా ఎంపికైనవారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. వినియోగదారులకు రియల్ టైమ్ ఆర్థిక సాయం, సేవలు అందించడానికి ఏఐ స్టార్టప్ పెర్ల్ టీతో ఏ కంపెనీ భాగస్వామ్యం చేసుకుంది?
   1) గూగుల్ పే 2) ఫోన్ పే
   3) పేటీఎం 4) అమెజాన్ పే
2. 2025, ఫిబ్రవరిలో రాజ్‌నాథ్ సింగ్ విడుదల చేసిన ద్వి వార్షిక హిందీ పత్రిక పేరు?
   1) రక్షా భారత్ 2) వీర్‌సేన
   3) శషక్త్ భారత్ 4) శక్తి సమాచార్
3. వివక్ష లేని దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఎప్పుడు జరుపుకొంటారు?
   1) మార్చి 1 2) మార్చి 2
   3) ఫిబ్రవరి 28 4) ఫిబ్రవరి 27
4. ప్రధాని మోదీ జహాన్ ఎ ఖుస్రో 25వ ఎడిషన్‌కు హాజరయ్యారు. దీన్ని ఏ నగరంలో నిర్వహించారు?
   1) మీరట్ 2) గువాహటి
   3) ఇండోర్ 4) న్యూఢిల్లీ
5. క్యాన్సర్ ప్రభావిత టాప్ 10 దేశాల్లో భారతదేశ క్యాన్సర్ మరణాల నిష్పత్తి అత్యధికం. క్యాన్సర్ మరణాల్లో ఏ దేశం ముందుంది?
   1) యూఎస్ఏ 2) చైనా
   3) జర్మనీ 4) జపాన్
6. పూరీలో జరిగిన 9వ జాతీయ ప్రజారోగ్య సంరక్షణ సదస్సును ప్రారంభించిన కేంద్ర మంత్రి ఎవరు?
   1) అమిత్ షా 2) రాజ్‌నాథ్ సింగ్
   3) జేపీ నడ్డా 4) జితేందర్ సింగ్
7. కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ సస్టెయినబిలిటీ హైజీన్, రెసిలెన్స్ ప్రాజెక్ట్ కోసం ఏడీబీ ఎంత రుణాన్ని మంజూరు చేసింది?
   1) 200 మిలియన్
   2) 500 మిలియన్
   3) 100 మిలియన్
   4) 50 మిలియన్
8. రెండో పింక్ లేడీస్ కప్-2025 ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఎక్కడ జరిగింది?
   1) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
   2) సౌదీ అరేబియా
   3) ఇరాన్ 4) ఇరాక్
9. ప్రతిష్ఠాత్మక మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ 2025లో దేశానికి ఎవరు ప్రాతినిధ్యం వహించనున్నారు?
   1) జ్యోతిరాదిత్య సింధియా
   2) అమిత్ షా
   3) రాజ్‌నాథ్ సింగ్
   4) జేపీ నడ్డా
10. 2025, ఫిబ్రవరిలో ముత్తూట్ ఫైనాన్స్ ఎన్ని నూతన శాఖలను తేవడానికి ఆర్బీఐ నుంచి అనుమతి పొందింది?
    1) 50 2) 75
    3) 100 4) 115
11. విద్యా సంస్థల్లో ప్రవేశాలకు 15 శాతం స్థానికేతర కోటాను రద్దు చేస్తున్నట్లు ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది?
    1) ఏపీ 2) తెలంగాణ
    3) తమిళనాడు 4) కర్ణాటక
12. రోమ్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి జీవ వైవిధ్యంపై సమావేశానికి సంబంధించిన 16వ పార్టీల సమావేశంలో ప్రారంభించిన 'కాలిఫండ్' ఉద్దేశం ఏమిటి?
    1) To support space exploration projects
    2) To protect biodiversity
    3) To promote digital banking
    4) To fund climate change protests
13. 2025, ఫిబ్రవరిలో చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రికేఫ్‌ను ఎవరు ప్రారంభించారు?
    1) జ్యోతిరాదిత్య సింధియా
    2) కె. రామ్మోహన్ నాయుడు
    3) నరేంద్ర మోదీ
    4) పీయూష్ గోయల్
14. అరుణాచల్ ప్రదేశ్‌లోని కామ్లే జిల్లాలోని బోసిమ్లాలో జరిగిన మొదటి ఉమ్మడి మెగా న్యోకుమ్ యుల్లో వేడుకకు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ హాజరయ్యారు. న్యోకుమ్ యుల్లో పండగను ఏ తెగవారు జరుపుకొంటారు?
    1) అపతని 2) మోన్పా
    3) నైషి 4) ఆది

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 3 | 3. 1 | 4. 4 |
| 5. 2 | 6. 3 | 7. 1 | 8. 1 |
| 9. 1 | 10. 4 | 11. 2 | 12. 2 |
| 13. 2 | 14. 3 | | |

1. ఏటా మార్చి 3న ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం నిర్వహిస్తారు. ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
   1) 2013 2) 2015
   3) 1997 4) 2000
2. నేషన్ వన్ పోర్ట్ ఇనిషియేటివ్‌ను ఏ కేంద్ర మంత్రి ప్రారంభించారు?
   1) పీయుష్ గోయల్
   2) సర్బానంద సోనావల్
   3) రాజ్‌నాథ్ సింగ్
   4) అమిత్ షా
3. అమెరికాకు చెందిన ప్రైవేటు ఏరోస్పేస్ కంపెనీ ఫైర్ ప్లై తన అంతరిక్ష నౌకని చంద్రునిపై విజయవంతంగా దింపింది?
   1) Blue Ghost mission 1
   2) Antares 300
   3) Fire Fly Alpha
   4) Fire Fly Gamma
4. అసెస్‌మెంట్ 2024 ప్రకారం వరుసగా మూడో సంవత్సరం దేశంలో సుస్థిరతలో అత్యధిక రేటింగ్ పొందిన బ్యాంకుగా ఏ బ్యాంక్ అవతరించింది?
   1) బంధన్ బ్యాంక్
   2) ఐసీఐసీఐ బ్యాంక్
   3) బ్యాంక్ ఆఫ్ బరోడా
   4) యస్ బ్యాంక్
5. 2025 రంజీ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకున్న జట్టు ఏది?
   1) విదర్భా 2) కేరళ
   3) ముంబయి 4) గుజరాత్
6. ప్రపంచ ఆరోగ్య సంస్థ తన పొగాకు నియంత్రణపై ముసాయిదా సమావేశం అమల్లోకి వచ్చి ఎన్నో వార్షికోత్సవాన్ని జరుపుకొంది?
   1) 15 2) 20 3) 10 4) 50
7. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీరేటును ఎంత శాతం వద్ద ఉంచాలని నిర్ణయించింది?
   1) 8.25 శాతం 2) 8.1 శాతం
   3) 8.20 శాతం 4) 7.25 శాతం
8. మొదటి అంతర్జాతీయ బుకర్ బహుమతి జాబితాలో ఏ కన్నడ పుస్తకం చేర్చారు?
   1) Small Bat 2) Parva
   3) Heart Lamp
   4) Kanura Heggaditi
9. 2025, మార్చి 4న సశక్తి పంచాయత్ నేత్రి అభియాన్ జాతీయ వర్క్‌షాప్‌ను ప్రారంభించనున్న మంత్రిత్వ శాఖ ఏది?
   1) సాంస్కృతిక, పర్యాటక అభివృద్ధి శాఖ
   2) పంచాయతి రాజ్ శాఖ
   3) మహిళా, బాలల అభివృద్ధి శాఖ
   4) అటవీ, వాతావరణ మార్పుల శాఖ
10. 'డెజర్ట్ హంట్ 2025' పేరుతో సమీకృత సర్వీస్ స్పెషల్ ఫోర్సెస్ వ్యాయామం భారత వైమానిక దళం ఏ వైమానిక దళ స్టేషన్‌లో నిర్వహించింది?
    1) ఉదయ్‌పూర్ 2) జైసల్మీర్
    3) అజ్మీర్ 4) జోధ్‌పూర్
11. ప్రజారోగ్య సంరక్షణపై 9వ జాతీయ శిఖరాగ్ర సమావేశం ఎక్కడ జరిగింది?
    1) ఒడిశా 2) మహారాష్ట్ర
    3) ఉత్తరాఖండ్ 4) ఉత్తరప్రదేశ్
12. మూడో SABA మహిళల బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్ టైటిల్ 2025ను ఏ దేశం గెలుచుకుంది?
    1) శ్రీలంక 2) మాల్దీవులు
    3) ఇండియా 4) నేపాల్
13. సోలార్ అల్ట్రావైలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్‌ను ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
    1) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
    2) ఇంటర్-యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రోనమి అండ్ ఆస్ట్రోఫిజిక్స్, పుణె
    3) బాబా ఆటోమిక్ రీసెర్చ్ సెంటర్, బార్క్ 4) ఏదీకాదు
14. కార్పొరేట్ బాండ్ల కోసం బాండ్ సెంట్రల్ అనే కేంద్రీకృత డేటాబేస్ పోర్టల్‌ను ప్రారంభించిన నియంత్రణ సంస్థ ఏది?
    1) ఆర్బీఐ 2) సెబీ
    3) ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా
    4) మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్
15. ప్రపంచ పౌర రక్షణ దినోత్సవంగా ఏ రోజును పాటిస్తారు?
    1) మార్చి 1 2) మార్చి 2
    3) మార్చి 3 4) మార్చి 4
16. ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లా మనాలో జరిగిన హిమపాతం నుంచి కనీసం 14 మంది బీఆర్వో కార్మికులను రక్షించారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ ఏ మంత్రిత్వ శాఖ కింద పని చేస్తుంది?
    1) హోంమంత్రిత్వ శాఖ
    2) రోడ్డు రవాణా అండ్ జాతీయ రహదారుల శాఖ
    3) రక్షణ శాఖ
    4) పర్యాటక శాఖ
17. ఆరోవిల్లే సాంస్కృతిక పట్టణాన్ని ఏ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది?
    1) విద్యా శాఖ
    2) పర్యాటక శాఖ
    3) సాంస్కృతిక శాఖ
    4) వాణిజ్య, పరిశ్రమల శాఖ

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 2 | 3. 1 | 4. 4 |
| 5. 1 | 6. 2 | 7. 1 | 8. 3 |
| 9. 2 | 10. 4 | 11. 1 | 12. 3 |
| 13. 2 | 14. 2 | 15. 1 | 16. 3 |
| 17. 1 | | | |

1. 97వ ఆస్కార్ అవార్డులకు సంబంధించి కింది వాటిలో సరైనది?
   ఎ. ఈ వేడుక లాస్ ఏంజిల్స్‌లో జరిగింది
   బి. ఉత్తమ చిత్రంగా 'అనోరా' నిలిచింది
   సి. 'ది బ్రూటలిస్ట్' చిత్రానికి గాను అడ్రియన్ బ్రాడీకి ఉత్తమ నటుడి అవార్డు లభించింది
   డి. అనోరా చిత్రంలో నటనకు మైకీ మాడిసన్‌కు ఉత్తమ నటి అవార్డు దక్కింది
   1) ఎ, బి సరైనవి 2) సి, డి సరైనవి
   3) ఏదీకాదు 4) అన్ని సరైనవే
2. జాతీయ భద్రతా దినోత్సవాన్ని ఏటా మార్చి 4న నిర్వహిస్తారు. ఈ సంవత్సరం భారత్ ఎన్నో జాతీయ భద్రతా దినోత్సవాన్ని నిర్వహించింది?
   1) 55 2) 50
   3) 54 4) 50
3. బాండ్ సెంట్రల్ అని పిలిచే కార్పొరేట్ బాండ్ల కోసం కేంద్రీకృత డేటాబేస్ పోర్టల్‌ను ఏ నియంత్రణ సంస్థ ప్రారంభించింది?
   1) ఆర్బీఐ 2) సెబీ
   3) ఐఆర్‌డీఏఐ
   4) మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్



4. ఇటీవల రుషికుల్య బీచ్‌కు 7 లక్షల ఆలివ్ రిడ్లీ తాబేళ్లు వచ్చాయి. ఈ బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఏపీ 2) తమిళనాడు
   3) ఒడిశా 4) గోవా
5. డాల్ఫిన్ అంచనా నివేదిక ప్రకారం డాల్ఫిన్‌లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
   1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్
   3) పశ్చిమబెంగాల్ 4) అసోం
6. సోలార్ అల్ట్రా వయొలెట్ ఇమేజింగ్ టెలిస్కోప్ పరికరం ఆదిత్య ఎల్1 మిషన్ ద్వారా సౌర మంటను గమనించింది. ఈ మిషన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?
   1) 2024, అక్టోబర్ 18
   2) 2025, జనవరి 15
   3) 2025, ఫిబ్రవరి 13
   4) 2024, సెప్టెంబర్ 2
7. దేశ మొదటి 'ప్రపంచ శాంతి' కేంద్రం ఎక్కడ ప్రారంభించారు?
   1) నోయిడా 2) బెంగళూరు
   3) గురుగ్రామ్ 4) గాజియాబాద్
8. ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్‌ను ఏ బీచ్‌కు రద్దు చేసింది?
   1) గోకర్ణ 2) కోవలం బీచ్
   3) రిషికొండ బీచ్
   4) భీమునిపట్నం బీచ్
9. డిఫెన్స్ అకౌంట్స్ కంట్రోలర్ జనరల్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరించారు?
   1) డా. మయాంక్ శర్మ
   2) తుహిన్ కాంత్ పాండే
   3) సంజీవ్ కుమార్
   4) సంజయ్ మల్హోత్రా
10. న్యూఢిల్లీలో డెయిరీ రంగంలో స్థిరత్వం, సర్క్యులారిటీపై వర్క్‌షాప్‌ను ఎవరు ప్రారంభించారు?
    1) నరేంద్ర మోదీ
    2) రాజ్‌నాథ్ సింగ్
    3) అమిత్ షా
    4) పీయూష్ గోయల్
11. మానవ హక్కులపై ఐటీఈసీ (ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్) ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌ను ఎవరు ప్రారంభించారు?
    1) భారత ప్రధాన న్యాయమూర్తి
    2) ప్రధానమంత్రి
    3) ఎన్‌హెచ్ఆర్‌సీ చైర్‌పర్సన్
    4) విదేశాంగ మంత్రి
12. 2025, ఫిబ్రవరిలో సేకరించిన మొత్తం జీఎస్టీ రాబడి ఎంత?
    1) రూ.1.70 లక్షల కోట్లు
    2) రూ.1.75 లక్షల కోట్లు
    3) రూ.1.89 లక్షల కోట్లు
    4) రూ.1.84 లక్షల కోట్లు
13. చిలీ ఓపెన్ 2025లో పురుషుల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్న భారత టెన్నిస్ ఆటగాడు?
    1) సుమిత్ నాగల్
    2) యుకి బాంబ్రీ
    3) రిత్విక్ చౌదరి బోలిపల్లి
    4) రామ్‌కుమార్ రామనాథన్

| సమాధానాలు | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 3 | 3. 2 | 4. 3 |
| 5. 1 | 6. 4 | 7. 3 | 8. 3 |
| 9. 1 | 10. 3 | 11. 3 | 12. 4 |
| 13. 3 | | | |

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

